జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 23 | డిసెంబర్ | 2025 • పేజీలు : 9



# నక్సలైట్స్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ధ్వంసం



**చర్ల, డిసెంబర్ 22:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్ గఢ్ లోని సుక్మాలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ లో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. ఆదివారం సిఆర్ పిఎఫ్ 150వ బెటాలియన్ జి/ఎఫ్ కంపెనీ సుక్మా పోలీసుల సంయుక్త బృందం మీనగట్ట గ్రామం లోని దట్టమైన అడవి కొండ ప్రాంతంలో అక్రమ ఆయుధాలు పేలుడు పదార్థాలను తయారు చేస్తున్న నక్సలైట్ ఫ్యాక్టరీని కనుగొని పూర్తిగా ధ్వంసం చేసింది.ఖచ్చితమైన నిఘా సమాచారం ఆధారంగా జరిగిన ఈ ఆపరేషన్ లో భద్రతా దళాలు పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు మరియు నక్సలైట్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. చాలా కాలంగా

మిగతా 2 లో...

## ప్రకృతి పరిరక్షణపై అవగాహనతో పాటు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**ఏరు ఉత్సవాలలో భాగంగా విజయవంతంగా ఫారెస్ట్ వాక్ కార్యక్రమం**



**చంద్రుగొండ,డిసెంబర్ 22,ప్రజా జ్యోతి:** ఏరు రివర్ ఫెస్టివల్ ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, జిల్లాలోని సహజ వనరులు, అటవీ సంపద ఆధారంగా పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఫారెస్ట్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఫారెస్ట్ వాక్‌ను ప్రారంభించారు. అటవీ ప్రాంతాల గుండా సాగిన ఈ వాక్ యువతకు ప్రకృతితో నేరుగా మమేకమయ్యే అవకాశం కల్పించిందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతం కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి ప్రశాంతంగా

మిగతా 2 లో...







# సింగ"రేడు"కు... బువ్వ కరువు...!

2 లో..

- రోజు వారి కూలీలుగా మారిన కార్మికన్న
- పూలు అమ్మిన చోటే కట్టెలమ్ముతున్న వైనం!
- ఓపెన్ కాస్టులతో ఉపాధి సమాధి
- కారుణ్య నియామాకాలతో కంటి తురుపు
- కానరాని నూతన గనులు
- ఓసీలపైనే ఆసక్తి
- అధిక ఉత్పత్తే కారణమా!
- ఊసేలేని కొత్త నియామకాలు
- మొక్కుబడిగా సింగరేణి వేడుకలు
- నేడు సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవం

రక్తా మాంసాల స్వేదంతో... భూగర్భంలోని నల్ల బంగారాన్ని వెతికి తీసి... కోట్లాది మందికి వెలుగులు పంచుతున్న సింగ'రేడు'.... అనేక సంస్కరణల చట్రంలో నలిగిపోతున్నాడు... నాడు దర్జాగా బతికిన కార్మికన్న నేడు రోజు కూలీగా... రెక్కాడనిదే డొక్కాడని దైన స్థితికి చేరుకున్నాడు.ఓపెన్ కాస్టుల పేరుతో కార్మికుల పొట్టగొడుతున్న విధానంతో... ఇల్లందుతో పాటు సింగరేణి గనులు... చరిత్ర గర్భంలో కలిసిపోయే ప్రమాదం దాపురించింది... సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'ప్రజాజ్యోతి' ప్రత్యేక కథనం..

• ఇల్లందు, ప్రజాజ్యోతి

## సింగరేణిని గ్లోబల్ ఇండస్ట్రీగా మార్చిన మాజీ సీఎండి

**సంస్థకు ఎనలేని సేవలందించిన బలరాముడికి ఘన సన్మానం...**

**సేవలను కొనియాడి ఘనంగా వీడ్కోలు...**




**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 22 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలందించిన ఎన్. బలరాం 2017 డిసెంబర్ నుండి 2025 వరకు సుమారు ఏడు సంవత్సరాలపాటు డిప్యూటేషన్ పై సేవలందించారు. సింగరేణిలో డైరెక్టర్ (ఫైనాన్స్)గా తన సేవలను ప్రారంభించి, అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్), డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ & వెల్ఫేర్), డైరెక్టర్ (ఆపరేషన్స్) వంటి కీలక బాధ్యతలను ఏకకాలంలో సమర్థవంతంగా నిర్వహించారు. తదనంతరం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి, సింగరేణి సంస్థను అపూర్వ అభివృద్ధి పథంలో నడిపించారు. పేద కుటుంబ నేపథ్యం నుంచి ఐఆర్ ఎస్ స్థాయికి ఎదిగిన ఆయన, సింగరేణిలో కార్మిక కేంద్రితమైన, సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే పరిపాలనకు బలమైన పునాది వేశారు. ముఖ్యంగా దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న

మిగతా 2 లో...

## వరాహావతారంలో భద్రాద్రి రామయ్య





**భద్రాచలం, డిసెంబర్ 22 ,ప్రజాజ్యోతి :** వరాహావతారంలో భద్రాద్రి రామయ్య స్వామి భక్తు లకు దర్శనమిచ్చాడు. సోమవారం స్వామివారిని వరాహావతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి వరాహావతారం అలంకరింపజేసి ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలోని బేడా మండపం వద్దకు తీసుకొచ్చి పూజలు జరిపారు. ఆ తర్వాత వేద పండితులు దివ్య ప్రబంధాలు చదివారు. ప్రత్యేక పూజలు అనంతరం పల్లకీపై ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, బాజా భజంత్రీలు, భక్తుల కోలాహలం నడుమ మిథిలా స్టేడియ ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన వేదికపై కొలువుదీర్చారు. ఆలయ అర్చకులు స్వామి వారికి హారతిని ఇవ్వగా, భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కోలాబాల నడుమ భక్తుల

మిగతా 2 లో...

## సింగరేణిని గ్లోబల్ ఇండస్ట్రీగా మార్చిన మాజీ సీఎండి

(మొదటి పేజీ తరువాయి...)

ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నియామకాల సమస్యను ధైర్యంగా పరిష్కరించి చరిత్ర సృష్టించారు. అందులో భాగంగా పీడీఎఫ్ కేటగిరీలో 350 మంది ఎస్టీ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు, ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న 665 ఎస్టీ బ్యాక్లాగ్ ఖాళీలను భర్తీ చేసి గిరిజన యువత జీవితాల్లో వెలుగులు నింపారు. ఇది సింగరేణి చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచింది. కార్మికుల శాలరీ అకౌంట్లకు అనుసంధానంగా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా వంటి పథకాల ద్వారా కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా కార్మికులు మరియు వారి కుటుంబాల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. రోజుకు 15–18 గంటల పాటు పనిచేస్తూ, అర్ధరాత్రి వేళల్లోనూ కార్మికుల సమస్యలను పరిష్కరించిన ప్రజాహిత పరిపాలకుడిగా కార్మికుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ & ఎస్టీ అసోసియేషన్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధరావత్ పంతుల – అధ్యక్షులు (ఎస్టీ అసోసియేషన్), ఈ. రాజేశ్వర్ రావు – అధ్యక్షులు (ఎస్సీ అసోసియేషన్), బి. నాగేశ్వర్ రావు – జనరల్ సెక్రటరీ (ఎస్టీ అసోసియేషన్), ఏ. నాగేశ్వర్ రావు – జనరల్ సెక్రటరీ (ఎస్సీ అసోసియేషన్), ఏ. భాస్కర్ రావు – సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఎస్టీ అసోసియేషన్), ఎం.వి. రావు – వైస్ ప్రెసిడెంట్ (ఎస్సీ అసోసియేషన్), జి. దశరత్ – వర్కింగ్ ప్రెసిడెంట్ (ఎస్టీ అసోసియేషన్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి. సూర్యనారాయణ – డైరెక్టర్ (ఆపరేషన్స్), శ్రీ ఎం. తిరుమలరావు – డైరెక్టర్ (ఈ & ఎం) ముఖ్య అతిథులుగా, చీఫ్ లైసన్ ఆఫీసర్ శ్రీ వీసం కృష్ణయ్య జీఎం ఇల్లందు ఏరియా, కిరణ్ రాజకుమార్ సిఎంఓ, వెంకటేశ్వర్లు జీఎం సివిల్, రాజీవ్ కుమార్ జీఎం విజిలెన్స్, బొజ్జ రవి జీఎం ఎంఎస్, జనరల్ సెక్రటరీ ఎస్సీ అసోసియేషన్ ఆంతోటి నాగేశ్వరరావు, సింగరేణి సీనియర్ అధికారులు సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరాహావతారంలో భద్రాద్రి రామయ్య

(మొదటి పేజీ తరువాయి...)

రామనామస్మరణలతో తిరువీధి సేవ సాగింది. తాతగుడి సెంటర్ లోని గోవిందరాజస్వామి ఆలయం వరకు స్వామివారిని తీసుకెళ్లి, అక్కడ నుంచి ఊరేగింపుగా తిరిగి ఆల యానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్ రావు, వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు నరసింహావతారంలో దర్శనం**

తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుడిని సం హరించేందుకు నారాయణుడు నరసింహావ తారాన్ని ధరించాడు. ఈ అవతార నిడివి స్వల్పకాల్పమైనా భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూత గ్రహ, కుజ గ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించటం వల్ల విముక్తి పొందుతారని శాస్త్రం చెబుతోంది.

## నక్సలైట్స్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి...)

నక్సలైట్లు నిర్వహిస్తున్న ఈ కర్మాగారాన్ని భద్రతా దళాలకు హాని కలిగించడానికి ఉపయోగిస్తున్నారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఈ చర్య నక్సలైట్ల సరఫరా ఆయుధాల తయారీ సామర్థ్యాలకు పెద్ద దెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలో వ్యూహాత్మక నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు నిరంతరం నిర్వహిస్తున్నామని, సానుకూల ఫలితాలు వస్తున్నాయని పోలీసు అధికారులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం, 2024 నుండి ఇప్పటివరకు జిల్లాలో 599 మంది నక్సలైట్లు లొంగిపోయారని, 460 మంది నక్సలైట్లను అరెస్టు చేశారని మరియు 71 మంది నక్సలైట్లు ఎన్ కౌంటర్లలో మృతి చెందారు అని అన్నారు .జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు చేపట్టిన కార్యకలాపాలు నిరంతరాయంగా కొనసాగుతాయని పోలీసు సూపరింటెండెంట్ సుక్మా అన్నారు. "పూనా మార్గేం – పునరావాసం నుండి పునరుత్పత్తి" ప్రచారంలో చేరడం ద్వారా నక్సలైట్లు జనజీవన స్రవంతి లోకి తిరిగి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వాధీనం చేసుకున్న పదార్థాలలో : సింగిల్ షాట్ రైఫిల్ ఎనిమిది, 12 బోర్ కాట్రిడ్జ్ లు – 15 ముక్కలు, ఎలక్ట్రిక్ డిటోనేటర్ – 05, కార్డెక్స్ వైర్ – 30 మీటర్లు, సేఫ్టీ ఫ్యూజ్ – 30 మీటర్లు, పీ ఈ కె పేలుడు పదార్థం – 2 కిలోలు, ఏ యెన్ ఎఫ్ ఓ పేలుడు పదార్థం – ఒక కిలో,అమ్మోనియం నైట్రేట్ – 10 కిలోలు, వైర్ లెస్ వి హెచ్ ఎఫ్ సెట్ – 08, మల్టీమీటర్ – ఒకటి , వెల్డింగ్ మెషిన్ – ఒకటి ,కట్టర్ మెషిన్ – ఒకటి , నక్సలైట్ యూనిఫాంలు యూనిఫాం తయారీ సామాగ్రి, నక్సలైట్ సాహిత్యం, ఆయుధ తయారీకి సంబంధించిన ఇతర వస్తువులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి .

# ప్రమాణ స్వీకార కార్యక్రమం

**మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పూజారి సామ్రాజ్యం**

**ఉప సర్పంచ్ గా కాపుల కృష్ణార్జును రావు**







**చర్ల, డిసెంబర్ 22: (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో సోమవారం మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన 26 మంది సర్పంచ్ లు , ఉపసర్పంచ్ లు , వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారాన్ని చేశారు. చర్ల మేజర్ పంచాయతీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించారు. తొలుత చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన పూజారి సామ్రాజ్యాన్ని మేజర్ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఈదయ్య ప్రమాణ స్వీకారం చేయించగా మండలంలోని 17 వార్డులు సంబంధించిన వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు .తదనంతరం ఉపసర్పంచ్ అయినటువంటి కాపుల కృష్ణార్జున రావు ప్రమాణ స్వీకారాన్ని చేశారు .ఈ సందర్భంగా చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు మాట్లాడుతూ చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ గా మాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మీరు మా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని పదవి బాధ్యత స్వీకరించిన నాటి నుండి పంచాయితీ అభివృద్ధికి పాటు పడతామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మండల ఎంపీడీవో ఈదయ్యను చర్ల మేజర్ పంచాయతీ కార్యవర్గ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నా దగ్గరికి వచ్చి చర్చించవచ్చు అని అన్నారు .ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ గా శ్రీమతి పొన్నగంటి సంధ్య, కట్టం కన్నారావు, శ్రీమతి కుక్కడపు రాజేశ్వరి, శ్రీమతి కేసరి నవీన, కల్లూరి మహేంద్ర ,వేల్పుల శివకృష్ణ, శ్రీమతి మచ్చ రాణి, యాలం రమేష్, ముత్యాల శివప్రసాద్, పలక పుష్పావతి, వరదల వరలక్ష్మి ,పొడుపు గంటి సమ్మక్క, గుండెపూడి భాస్కరరావు, సింగా సంతోష్ ,శ్రీమతి కట్టం స్పందనలు ప్రమాణ స్వీకారం చేసారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణపై అవగాహనతో పాటు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధే ప్రధాన లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

సమయం గడపడానికి అనువైన మంచి పిక్నిక్ స్పాట్ గా, అలాగే పర్యటించడానికి అద్భుతమైన సహజ ప్రదేశమని తెలిపారు. అడవులు, కొండలు, సెలయేర్లు, సహజ వృక్ష సంపద కలగలిసి ఉన్న ఈ ప్రాంతం భవిష్యత్తులో జిల్లాకు ప్రధాన పర్యాటక కేంద్రంగా ఎదిగే అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి సహజ సుందర ప్రాంతాలను యువత పెద్ద సంఖ్యలో సందర్శించి, వాటి విశిష్టతను సమాజంలోని ఇతరులకు తెలియజేస్తూ పర్యాటకంగా అభివృద్ధి చెందే విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఫారెస్ట్ వాక్ సందర్భంగా పాల్గొన్న యువత అడవిలోని సహజ అందాలు, సెలయేర్లు, వెదురు గుంపులు, వివిధ రకాల పండ్లు, ఔషధ మొక్కలు, వృక్షజాలం, జీవ వైవిధ్యానికి సంబంధించిన అంశాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో అడవుల పాత్ర ఎంత కీలకమో ఈ వాక్ ద్వారా అవగాహన కలిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాల్గొన్న యువత హస్తల వీరన్న స్వామి దర్శనం చేసుకొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ముగించారు. ప్రకృతి, ఆధ్యాత్మికత రెండూ కలిసిన ఈ కార్యక్రమం యువతకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూ అభివృద్ధి సాధించడమే లక్ష్యమని, ఇందుకు యువత భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, NCC & NSS వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్ఎల్ఏ తాటి



**ములకలపల్లి, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి:** ములకలపల్లి మండల కేంద్రంలో ఆంధ్రప్రభ విలేకర్ రమేష్ గారి మాతృమూర్తి సావిత్రి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూల మాలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో తెళ్ళ చెన్నయ్య ,మిరియాల కమలాకర్, అశ్వారావుపేట ఆంధ్రప్రభ ఆర్ సి శేఖర్, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంకంపాలెంలో నూతన ప్రజాప్రతినిధుల ప్రమాణస్వీకారం

**హాజరైన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు**



**దమ్మపేట, డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం,అంకంపాలెం గ్రామ పంచాయతీలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ శ్రీ పైడి వెంకటేశ్వరావు నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నూతన పాలకవర్గానికి ఆహ్వానం పలికారు.ఈ సందర్భముగా పైడి మాట్లాడుతూ ప్రమాణస్వీకారంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమిష్టిగా ముందుకు తీసుకెళ్లడం నూతన ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని తెలియజేశారు.

# ఘనంగా గణిత దినోత్సవం

- శ్రీనివాస రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులు

**టేకులపల్లి,డిసెంబర్22,ప్రజాజ్యోతి:** జాతీయ గణిత దినోత్సవాన్ని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సై ఆలకుంట రాజేందర్, పూలమాల వేసి నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలనా లతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితంపై మక్కువ పెంచుకున్నట్లయితే జీవితంలో అనేక సమస్యలను పరిష్కరించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చన్నారు.ఇష్టంతో ప్రాక్టీస్ చేస్తే సులభమైన సబ్జెక్టు అని తెలిపారు. గణితం అనేది నిత్యజీవితంలో భాగం అని దానికి సంబంధించిన మోడల్ ఏర్పాటు చేయడం జరిగింది. గణితం మోడల్ ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు



పాటల,డ్రామా, డాన్సు, క్విజ్ పోటీలో నిర్వహించారు.ఈ పోటీలో విజేతలకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్ సి ఓ బి రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిఓ వి. బ్యూలా రాణి, ఉపాధ్యాయులు బి. సుప్రియ, వి నాగేంద్రబాబు, ఎస్.కె మహబూబి తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు





**భద్రాచలం టౌన్, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణం లోని క్రాంతి విద్యాలయంలో సోమవారం ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన గణిత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల్లో గణితం పై ఆసక్తిని పెంపొందించడం మోడల్స్ ప్రదర్శన, చాట్ ఎగ్జిబిషన్, గణిత క్విజ్ పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు గణితం కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా నిజజీవితంలో ఎలా ఉపయోగపడుతుందో ఉపాధ్యాయులు సులభమైన ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ గణితం విద్యార్థుల్లో తార్కిక శక్తిని సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది ప్రతి విద్యార్థి గణితాన్ని భయపడకుండా ఆనందంగా నేర్చుకోవాలి అని తెలిపారు, శ్రీనివాస రామానుజన్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఆయన కృషిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు ఇలాంటి విద్యా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగాపురంలో ప్రమాణ స్వీకారం

- సర్పంచ్ గా గుగులోతు మంగ
- ఉప సర్పంచ్ గా తడికల నరేష్



**చర్ల, డిసెంబర్ 22:(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో గ్రామపంచాయితీ ఎన్నికల్లో లింగాపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం సాధించిన సందర్భంగా సోమవారం లింగాపురం పంచాయతీ కార్యాలయంలో అభ్యర్థుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమం లో సర్పంచ్ ,ఉప సర్పంచ్ లు ,వార్డు మెంబర్స్ ఉదయం 10 గంటలకు గ్రామ సభ్యుల, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారం చేసారు . ఈ కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ గూగులోతు మంగ ,ఉప సర్పంచ్ తడికల నరేష్ లు మాట్లాడుతూ ప్రజలు, గ్రామపెద్దలు ఓటువేసి మమ్మల్ని గెలిపించిన వారందరికి కృతజ్ఞతలు చెబుతూ గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న పరిష్కారం చేస్తానని లింగాపురం పంచాయతీని ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దటంలో తమవంతుగా కృషి చేస్తామని మీరు ఏ నమ్మకంతో అయితే మమ్మల్ని గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా లింగాపురం పంచాయతీలో సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామని అన్నారు. ప్రమాణస్వీకారంలో పాల్గొన్న వార్డు మెంబర్ లు పూనం మహాలక్ష్మి , పూజారి దివ్య, నందుల వరలక్ష్మి ,గొప్ప లీల, తడికల నరేష్, ముడెం లావణ్య, దేవరకొండ సాయి,తోటపల్లి పార్వతి ప్రమాణ స్వీకారం చేసారు .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందారు రామకృష్ణ, ఎర్రంకి బాబ్జి, ఎర్రంకి రామారావు, ఆవుల శ్రీనివాస రావు, ఆవుల బాబురావు, ఆవుల పుల్లారావు, మేడిచర్ల రామ్మోహన్, మేడిచర్ల వీర కుమార్, చింతలపూడి లక్ష్మీనారాయణ, మేడబత్తిని బుల్లి ,బాబు, తడికల వెంకటేశ్వర్లు, తడికల నాగేశ్వరరావు, కర్రి అబ్బాయి ,మాజీ సర్పంచ్ సరియం రాధా, మేడబత్తిని మనోహర్, కాకర్ల జై బాబు, గుండ్ల రంజిత్, గుండ్ల ఆనంద్, మైప చిరంజీవి , పవన్ కుమార్, చల్ల సంతోష్ ,తడికల సాయిబాబు, మేడబత్తిని వాసు, బాబు, కాకర్ల సత్యేంద్ర కుమార్, ముత్యాల సంపత్ ,అడ్డగర్ల రాఘవేంద్ర కుమార్, ముడెం ఆదినారాయణ ,సోయం సీతారాం, రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టర్మినేట్ అయిన జేఎంఈటిలకు పునః: నియామకానికి ఇంటర్వ్యూల నిర్వహణ



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 22 – ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటి) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన జేఎంఈటి ఉద్యోగులను వారి విజ్ఞప్తి మేరకు తిరిగి విధుల్లోకి తీసుకోవటం కొరకు హైపర్ కమిటీచే సోమవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. కమిటీ సభ్యులు జీఎం(సిపిపి)ఏ.మనోహర్, జీఎం(సేఫ్టీ)కే.సాయిబాబు, జీఎం(పర్సనల్) బిజిత్ & పిఎం కవితా నాయుడు, జీఎం(హెచ్ఆర్డి) ఆర్.విజయ ప్రసాద్, జీఎం (ఎంఎస్) బొజ్జ రవి ఇంటర్వ్యూలను నిర్వహించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో సింగరేణి యాజమాన్యం మరియు గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూసి) కు మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందం ప్రకారం సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ (పా) ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయి పునర్నియామకం కొరకు దరఖాస్తు చేసుకున్న జేఎంఈటి ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి ఈ రోజు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సింగరేణి సంస్థ నందు ఉద్యోగం పొందటం ఒక వరం లాంటిది అని, బయట పోటీ ప్రపంచం లో ఉద్యోగం రాక చాలా మంది బాధపడుతున్నారని, అలాంటిది సింగరేణి సంస్థ నందు ఉద్యోగం పొంది డిస్మిస్ కావటం చాలా బాధాకరం అని, సింగరేణి సంస్థ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రోజు వారి విధులకు హాజరవుతూ ఉద్యోగాలను పోగొట్టుకోవద్దని, ఏ ఏరియాలో ఉద్యోగం ఇచ్చినా వెళ్ళి సక్రమంగా డ్యూటీలను చేసుకొని వ్యక్తిగత అభివృద్ధితో పాటు కంపెనీ అభివృద్ధి కి కూడా పాటుపడాలని కోరారు. ఈ ఇంటర్వ్యూలకి దరఖాస్తు చేసుకున్న అయిన 34 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలువగా 33 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఏజిఎం (పర్సనల్) కే.అజయ్ కుమార్, డిజిఎం(హెచ్ఆర్డి) ఎండి.జాఫర్, ఎస్ఈ(ఐఈ) వై.శంకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రిలియంట్ లో ఘనంగా మ్యాథ్స్ డే



**బూర్గంపహాడ్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల నందు జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రయోగ నమూనాలను తయారు చేసి ప్రదర్శించగా, ఉపాధ్యాయులు విద్యార్థులకు క్విజ్, గణిత శాస్త్ర పజిల్స్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బివిఎన్ఆర్ విద్యార్థుల ప్రదర్శించిన ప్రదర్శనలను వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిత్యజీవితంలో మ్యాథ్స్ తో సంబంధం ఉంటుందని మ్యాథ్స్ పట్ల భయం వీడి ఇష్టంతో సాధన చేసినట్లయితే విద్యార్థుల కెరియర్ తీర్చిదిద్దడంలో దాని ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తిని పెంచడం రామానుజన్ చేసిన పరిశోధనలు స్మరించుకోవడం ఈ గణిత దినోత్సవ ప్రధాన లక్ష్యమని తెలిపారు.1729 సంఖ్యను ' హార్డీ రామానుజన్' సంఖ్యగా పిలవడం ఆయన ప్రతిభ కి ప్రత్యేకత నిదర్శనం గా చెప్పవచ్చని ఆయన తెలియజేశారు.అనంతరం వ్యాసరచన, క్విజ్,మాథ్స్ నమూనాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్రిలియంట్ హెడ్ మిస్ట్రెస్ స్వర్ణకుమారి బహుమతులను ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 36 పంచాయతీల సర్పంచుల ప్రమాణ స్వీకారం

**టేకులపల్లి,డిసెంబర్22,ప్రజాజ్యో తి:** టేకులపల్లిమండలంలోని గ్రామ పంచాయతీల్లో నూతన అధ్యాయం మొదలైంది.మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు,312 వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.ప్రజల సాక్షిగా బాధ్యతలు చేపట్టి, పల్లె ప్రగతికి సరికొత్త బాటలు వేస్తామని ప్రతినబూనారు. ఇన్నాళ్లూ ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలు నేటి నుంచి ప్రజాప్రతినిధుల చేతుల్లోకి రావడంతో గ్రామాల్లో కోలాహలం నెలకొంది.ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం మండలంలోని 36 పంచాయతీ కార్యాలయాలను మామిడి తోరణాలు,పూలతో పెళ్లి మండపాల్లా ముస్తాబు చేశారు. ఎన్నికైన ప్రతినిధులు తమ అనుచరులు,కుటుంబ సభ్యులతో కలిసి భారీ ర్యాలీగా కార్యాలయాలకు చేరుకున్నారు.





మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు ఆయా పంచాయతీలో ప్రమాణం చేయించగా, అనంతరం ప్రజాప్రతినిధులు బాధ్యతలు స్వీకరించి తమ కుర్చీల్లో ఆసీనులయ్యారు.బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజాప్రతినిధులు తమ ప్రాధాన్యతలను చాటుకున్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు మోక్షం కల్పించడం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని సర్పంచులు ధీమా వ్యక్తం చేశారు. వివిధ కార్యక్రమాలలో మండల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫిబ్రవరిలో జరగబోయే ఫౌండేషన్ లిటరసీ సర్వేకి పిల్లలను సన్నద్ధం చేయాలి



**టేకులపల్లి,డిసెంబర్ 22, ప్రజాజ్యోతి :**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు మూడు కాంప్లెక్స్ లు టేకులపల్లి,బోడు,కుంటల కాంప్లెక్స్ లో భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ వారు ఫిబ్రవరిలో నిర్వహించబోయే ఫౌండేషనల్ లిటరసీ సర్వే కొరకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్ తెలిపారు. టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి, టేకులపల్లి లో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన ఆయన ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ జూలైలో జరిగిన బేస్ లైన్ పరీక్ష,నవంబర్లో జరిగిన మిడ్లైన్ పరీక్షల ఫలితాల ఆధారంగా కనీస సామర్థ్యాలు లేని పిల్లలను గుర్తించి వారిలో సామర్థ్యాల పెంపుదలే లక్ష్యంగా బోధనా అభ్యసన వ్యూహాలను ఏర్పరచు కోవాలని,తదనుగుణంగా వనరులను వినియోగించుకొని బోధనా అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని సూచించారు. అంతకు ముందు విద్యార్థుల సామర్థ్యాలను మిడ్లైన్ పరీక్ష ఆధారంగా పాఠశాల వారీగా విశ్లేషించి, స్లో లెర్నర్స్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలో పలు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు , కాంప్లెక్స్ సెక్రటరి బాణోత్ లక్ష్మా ఉపాధ్యాయులు మంగీలాల్, నరేష్ , దేవదాసు, శ్రీనివాసరావు,రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ ఖరారు

- **విద్యుత్ సంస్థలపై నెలకు రూ.9.39 కోట్ల అదనపు భారం.**
- **మొత్తం 71,387 మంది ఉద్యోగులు,ఆర్టిజన్లు, పెన్షనర్లకు లబ్ధి.**



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 22(ప్రజా జ్యోతి ):**విద్యుత్ ఉద్యోగులు,ఆర్టిజన్లు, పెన్షనర్లకు 17.651 శాతం డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) / డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) ను ఖరారు చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆమోదం తెలిపారు.బహిరంగ మార్కెట్ లో పెరుగుతున్న ధరల సూచికను ఆధారంగా తీసుకుని ప్రతి సంవత్సరం జనవరి,జులై నెలల్లో డీఏ /డీఆర్‌ను సమీక్షించి విడుదల చేస్తారు.అందులో భాగంగా ఈ ఏడాది జులై 1, 2025 నుండి అమలయ్యేలా విద్యుత్ ఉద్యోగులు,ఆర్టిజన్లు,పెన్షనర్లకు డీఏ /డీఆర్‌ను 17.651 శాతంగా ఖరారు చేశారు.ఈ నిర్ణయం వల్ల విద్యుత్ సంస్థల పరిధిలో ఉన్న మొత్తం 71,387 మంది ఉద్యోగులు,ఆర్టిజన్లు,పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు.తాజా డీఏ పెంపుతో విద్యుత్ సంస్థలపై ప్రతి నెలా సుమారు రూ.9.39 కోట్ల అదనపు ఆర్థిక భారం పడనుంది.

**సంస్థల వారీగా లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి:టీజీ ట్రాన్స్‌కో:**ఉద్యోగులు : 3,036 మంది,ఆర్టిజన్లు : 3,769 మంది,పెన్షనర్లు : 2,446 మంది మొత్తం : 9,251 మంది,**జెన్‌కో:**ఉద్యోగులు : 6,913 మంది,ఆర్టిజన్లు : 3,583 మంది,పెన్షనర్లు : 3,579 మంది,**ఎస్పీడీసీఎల్:**ఉద్యోగులు : 11,957 మంది,ఆర్టిజన్లు : 8,244 మంది,పెన్షనర్లు : 8,244 మంది,**ఎన్పీడీసీఎల్:** ఉద్యోగులు : 9,728 మంది,ఆర్టిజన్లు : 3,465 మంది,పెన్షనర్లు : 6,115 మంది,మొత్తంగా అన్ని విద్యుత్ సంస్థలను కలిపి 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు,పెన్షనర్లు ఈ డీఏ పెంపు ద్వారా లబ్ధి పొందనున్నారు.

# నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం























**పాల్వంచ(టౌన్), డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):**పాల్వంచ మండల పరిధిలోని మొత్తం 36 గ్రామ పంచాయతీలకు గాను 35 గ్రామ పంచాయతీల సర్పంచులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.పాండురంగాపురం గ్రామ పంచాయతీలో ఎన్నిక ప్రక్రియ పూర్తికాకపోవడంతో అక్కడ సర్పంచ్ ప్రమాణ స్వీకారం జరగలేదని అధికారులు తెలిపారు.అదేవిధంగా మండలంలో మొత్తం 282 వార్డు మెంబర్ల స్థానాలకు గాను 12 వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాకపోవడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి.ఈ 12 వార్డులు పాండురంగాపురం (8), సంగం (2), సోములు గూడెం (2) గ్రామ పంచాయతీలకు చెందినవిగా పేర్కొన్నారు.మిగిలిన 270 వార్డు మెంబర్లలో కొత్త సూరారం గ్రామ పంచాయతీకి చెందిన 7 మంది వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేయలేదు. కాగా,మిగతా 263 మంది వార్డు మెంబర్లు సోమవారం విజయవంతంగా ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు.ఈ విషయాలను ఎంపీడీవో కార్యాలయం తెలిపాయరు.

## ఇరవెండిలో ఘనంగా గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- **కార్యక్రమనికి హాజరైన మాజీ జడ్పీటీసీ**



**బూర్గంపహాడ్,డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి ):**బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండిలో స్థానిక సంస్థల ఎన్నికల పోరులో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు మెంబర్లకు సీనియర్ నాయకులు తాళ్లూరి పంచాక్షరయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు.నూతన సర్పంచ్ గుమ్మడి బాబు రావు, ఉపసర్పంచ్ మహంకాళి రామరావు,వార్డు మెంబర్లు వేదికపై ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. బూర్గం పహాడ్ మండల మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరై నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం మొదటి పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీకి సంబంధించిన రోడ్లు, మంచినీటి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీ కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, మహిళలు యువకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## డీఈఓ ను కలిసిన డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కమిటీ

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి )**భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.యు నాగలక్ష్మి ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమిటీ కి ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను డిఇఓ తో చర్చించారు. డిఈఓ నాగలక్ష్మి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు ప్రసాద్ బాబు ముఖ్య సలహాదారు పలివెల రవికుమార్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి ఎస్.వి కిషోర్ ట్రెజరర్ స్థానికొమ్ము చైతన్య రెడ్డి, ఉపాధ్యక్షులు బి ఎన్ ఆర్, ఆశిక్ లైక్, కార్యవర్గ సభ్యులు సురేష్ రాంబాబు , రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## పంచాయితీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం





**గుండాల ప్రజా జ్యోతి. 22.** మండలంలోని గ్రామపంచాయతీ కార్యవర్గం ప్రమాణస్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు సోమవారం గుండాల మండలంలోని 11 గ్రామపంచాయతీలలో సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు 17న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు అధికారికంగా సోమవారం ప్రమాణం చేశారు గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా కోరం సీతారాములు రోల్లగడ్డ సర్పంచ్ గ బుఖ్య మంగమ్మ లింగగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చింత వెంకటేశ్వర్లు సాయనపల్లి సర్పంచ్ గా కల్తీ కృష్ణవేణి దామరతోగు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కృష్ణారావు పడుకొని గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈసం సంజీవరావు ముత్తాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తీ రాధా మామ కన్ను గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తీ రజిత కాచనాపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా జర్పుల కిషన్ శెట్టిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఢిల్లీ వసంతరావు శంభుని గూడెంగ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈసం సుమలత తో పాటు ఆయా గ్రామపంచాయతీలలో ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

## మండలంలో సర్పంచుల ప్రమాణ స్వీకారం.. బాధ్యతల స్వీకరణ





**పినపాక,డిసెంబర్ 22(ప్రజాజ్యోత ):**పినపాక మండలం 23 గ్రామపంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులచే, పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం సర్పంచ్ లకు గ్రామ ప్రత్యేక అధికారులు బాధ్యతలు అప్పగించారు.ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ ప్రత్యేక అధికారులు శాలువాతో సర్పంచ్ తో పాటు పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తామని, గ్రామస్తుల సహకారంతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో సంకీర్త్, తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు ,మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఓడిన...! ఇచ్చిన మాట నిలబెట్టుకున్న 1వ వార్డు అభ్యర్థి కృష్ణవేణి

- సొంత ఖర్చులతో మురుగునీరు వెళ్లడానికి మరమ్మత్తులు
- ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు





**భద్రాచలం టౌన్, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)**డిసెంబర్ 11 తేదీన జరిగిన భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 1వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అర్చకులు మురళి కుమార్తె ఏ. కృష్ణవేణి ఎన్నికల్లో ఓడిన 1 వార్డు సభ్యులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.భద్రాచలం పట్టణం స్థానిక ఒకటో వార్డు నందు పంచాయతీ ఎలక్షన్స్ ముందు వార్డు సభ్యులందరూ ఒక ఫ్లెక్సీ ఏర్పాటుచేసి ఓటుకు నోటు వద్దు మాకు ఈ డ్రైనేజ్ ప్రాబ్లెమ్ లేకుండా చేయమని ఒక ఫ్లెక్స్ ఏర్పాటు చేశారు. ఒకటోవ వార్డ్ నుండి స్వతంత్ర అభ్యర్థి గా పోటీచేసిన శ్రీమతి కృష్ణవేణి నాకు ఓటు వేసిగెలిపించండి. నేను గెలిచినాగాని,ఓడిన మీకు ఈ సమస్య ను తీరుస్తాను అని మాట ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టు కోసం సొంత ఖర్చులతో మురుగునీరు పోవటం కోసం కాలువని ఏర్పాటు చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి కృష్ణవేణి తండ్రి మురళి అయ్యగారు కూడా అడిగిన వారికి లేదనకుండ సహాయం చేస్తూ ఉన్నారు. ఈ సందర్భం గా కాలనీవాసులు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కృష్ణవేణికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో తాను ఓడిపోయిన ఒక టో వార్డులో సభ్యులందరికీ ఎలాంటి సమస్యలు ఉన్నా నన్ను సంప్రదించాలని, న్యాయపరమైన సమస్యలు ఉన్న తాను తీరుస్తానని ఎటువంటి సమస్యనైనా తాను పోరాడి పరిష్కారం చూపుతానని వార్డు సభ్యులకు హామీ ఇచ్చారు.

# యస్&పిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 22 – ప్రజాజ్యోతి:**సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ లోని సెక్యూరిటీ ట్రైనింగ్ సెంటర్ లో సోమవారం నుంచి 28 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 38వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ & ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను ఏరియా సెక్యూరిటీ అధికారి / ట్రైనింగ్ అధికారి యం. డి జాకీర్ హుస్సేన్ యస్&పి.సి. ట్రైనింగ్ సెంటర్ కొత్తగూడెం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరుగుతుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మరియు మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వందనసమర్పణ గావించారు.

# మండలంలో కొలువుదీరిన నూతన పంచాయతీ పాలకవర్గాలు









**ఆళ్లపల్లి, డిసెంబర్22. ప్రజాజ్యోతి** ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా నూతన ప్రజాస్వామ్య పండగ సంతరించుకుంది. ఇటీవల జరిగిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు సోమవారం నాడు ఆయా పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు.మండలంలోని మొత్తం 12 గ్రామ పంచాయతీల నూతన సారథులు బాధ్యతలు చేపట్టడంతో పల్లెల్లో కోలాహలం నెలకొంది. ఎన్నికల అధికారులు విజేతలతో ప్రమాణ స్వీకారం చేయించగా, గ్రామస్తులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ తమ ప్రతినిధులకు ఘనస్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన సర్పంచుల జాబితా:మండల వికాసమే లక్ష్యంగా బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచుల వివరాలు ఇక్కడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పేరు (ఆళ్లపల్లి) వాసం సుస్మిత ,(మర్కోడు)సుతారి రమాదేవి,(పెద్ద వెంకటాపురం)వజ్జ ఉమా,(రాయపాడు) ఊకే చిన్నపాపయ్య,(అనంతోగు)కల్తీ వెంకటేశ్వర్లు),(పాతూరు) ఈసం రుక్మిణి , (రామంజిగూడెం) మోకాళ్ళ శేఖర్ ,(రాఘవపురం)రామనరసయ్య,(బోడాయికుంట) ఏడుల్ల శ్రావణి,(నడిమిగూడెం)తెల్లం సంధ్య కుమారి,(అడవి రామవరం )పాయం సూర్యకాంతం ,( దొంగతోగు) బచ్చల పాపారావు , ఉప సర్పంచుల ఎన్నిక సర్పంచులతో పాటు వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. మర్కోడు గ్రామ పంచాయతీ ఉప సర్పంచుగా వగలబోయిన సతీష్ బాధ్యతలు చేపట్టారు.అవినీతి రహిత పాలన అందిస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం" అని నూతన సర్పంచులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాస్టర్ మైండ్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



**పాల్వంచ (టౌన్), డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం, పాండురంగాపురం గ్రామంలో గల మాస్టర్ మైండ్ కిడ్స్ స్కూల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం,జీ.రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా,గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాండురంగాపురం సర్పంచ్ అజ్మీర రుక్మాన,ఉప సర్పంచ్ మార్గం అంకయ్య, తవసులగూడెం సర్పంచ్ జీ. రమేష్,ఉప సర్పంచ్ ఇట్టబోయిన రాజశేఖర్, ఇల్లందుపాడు సర్పంచ్ లక్ష్మి,ఉప సర్పంచ్ బిందు,సూరారం సూడే సర్పంచ్ మహేశ్వరి,ఉప సర్పంచ్ కోరాకుల సరితలను మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ స్కూల్ ఉపాధ్యాయులు సమీరా, రేచల్,చైతన్య,శిరీష,లక్ష్మి ,కవిత, అరుణ,రవళి,గీత, వంశీ,శ్రావణి, గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాన్న ఆశయాలను కొనసాగిస్తా..

- శ్రీ సరస్వతీ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ లిఖిత









**చర్ల , డిసెంబర్ 22: (ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో సోమవారం తేగడ గ్రామంలోని శ్రీ సరస్వతీ విద్యా నికేతన్ వ్యవస్థాపకులైనటువంటి శ్రీనివాస చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లిఖిత మాట్లాడుతూ ఈ పాఠశాలను మా తండ్రి అయిన శ్రీనివాస చక్రవర్తి స్థాపించడం జరిగినదని తదనంతరం పాఠశాల బాధ్యతలను మా తల్లి తర్వాత నేను స్వీకరించానని మా తండ్రి జ్ఞాపకార్థం వారి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పాఠశాలలో ఏదో ఒక సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలకు ప్రోత్సాహం కలిగించే కార్యక్రమాలను చేపడుతున్నామని దానిలో భాగంగా పాఠశాలలో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి క్రీడలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగినదని అన్నారు . పిల్లలను ఉద్దేశించి లిఖిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని పాఠశాలలో చెబుతున్న పాఠాలను జాగ్రత్తగా నేర్చుకోవాలని మీకోసం పాఠశాలలో ఉపాధ్యాయులు అందరూ శ్రమించి పాఠాలు మీకు బోధిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా మీకు మీ తల్లిదండ్రులకు కూడా పేరు వస్తుందని చిన్నప్పటినుండి మనము పెద్దయ్యాక ఏమి అవ్వాలి అని ప్రణాళికను రూపొందించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామపంచాయతీ సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ హాజరవ్వగా వారి తండ్రి జ్ఞాపకార్థం శాలువాతో సత్కరించి స్వీట్ బాక్స్ ను అందజేశారు .నూతన సర్పంచ్ జమ్ముల మురళీకృష్ణ మాట్లాడుతూ తేగడ పంచాయతీలోనే సరస్వతి విద్యానికేతన్ ఉన్నందున పాఠశాల అభివృద్ధికి తన వంతు తాను కృషి చేస్తానని తెలియజేశారు . శ్రీనివాస చక్రవర్తి ఆప్త మిత్రుడైన సీతాపతికి శాలువాతో సత్కరించి స్వీట్ బాక్సును అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్, ఉపాధ్యక్షుల రమణ, జర్నలిస్టు సురేష్, రాజేష్, రెడ్డి, సతీష్,చక్రవర్తి సన్నిహితులు సీతాపతి, శ్రవణం, పాఠశాల సిబ్బంది అమీనా, సాంబశివరావు, స్కూల్ ఉపాధ్యాయులు, అరుణ,రాజేశ్వరి, పూజ, చంద్రకళ, కమల, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారి, ఉద్యోగులు వీరే

- సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల్లో సన్మానం







**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 22 – ప్రజాజ్యోతి:**సింగరేణి ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా కార్పొరేట్ ఏరియాకు గాను ఉత్తమ అధికారి కేటగిరీలో బి. శ్రీనివాస రావు, జిఎం ఎక్స్ప్లోరేషన్ ను ఉత్తమ అధికారిగా మరియు ఉత్తమ ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగి కేటగిరీ నందు కే.వేంకటేశ్వర ప్రసాద్, సీనియర్ సిటి టెక్నీషియన్, మెయిన్ హాస్పిటల్, డి.వి.వి.నాగేంద్ర ప్రసాద్, ఫిట్టర్, సెంట్రల్ వర్క్ షాప్ లను ఎన్‌సిడబల్యూఏ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. వీరికి మంగళవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయము లో ఉదయం 9 గంటలకు జరుగు సింగరేణి ఆవిర్భావ దినోత్సవము వేడుకలలో ముఖ్య అతిధి చేతులమీదుగా బహుమతుల ప్రధానం జరుగును.

# ఘనంగా గణిత దినోత్సవం



**దమ్మపేట,డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండలం, దుర్గం గొల్లగూడెం పాఠశాల ప్రాంగణం ఈరోజు గణిత దినోత్సవాన్నిపురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సిహెచ్. చంద్రకళ అధ్యక్షత వహించారు,ఈ సందర్భంగా శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ గణితం కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా జీవితానికి దారి చూపే శాస్త్రమని పేర్కొన్నారు.గణిత ఉపాధ్యాయులు ఎ. సామ్య, బి. భద్రం నిర్వహించిన గణిత క్విజ్‌లు, ప్రశ్నోత్తర కార్యక్రమాలు విద్యార్థులను ఉత్సాహపరిచాయని, భవిష్యత్తు అవకాశాలు, రోజువారీ జీవితంలో గణిత వినియోగం గురించి వారు సులభంగా వివరించడంతో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారని, పాఠశాల సిబ్బంది సహకారంతో, విద్యార్థుల చైతన్యంతో ఈ గణిత దినోత్సవం విజయవంతంగా ముగిసిందని తెలియజేశారు.

## పాల్వంచలో భారీ చోరీ

- రూ 5 లక్షల నగదు,నాలుగు తులాల బంగారం అపహరణ





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి** పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెంలో ఒక కేటీపీఎస్ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ జరిగిన సంఘటన సోమవారం వెలుగు చూసింది , ఇందుకు సంబంధించిన వివరాలు ఇంటి యజమాని, పోలీసులు తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి పాల్వంచ పట్టణ పరిధిలోని ఏడవ వార్డు ఒడ్డుగూడెం సాయిరాం నగర్ లో నివాసం ఉంటున్న కేటీపీఎస్ ఉద్యోగి తులసీదాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 21న ఆది వారం ఇంటికి తాళాలు వేసి భద్రాచలం వెళ్లారు, తిరిగి సోమవారం ఉదయం ఇంటికి చేరుకున్న తులసి దాస్ కుటుంబ సభ్యులు ఇంటికి వేసి ఉన్న తాళాలు పగలగొట్టి ఉండడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు, దీంతో ఇంటి యజమాని తులసీదాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు ,దీంతో పట్టణ ఎస్ఐ సుమన్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా విచారణ చేశారు , ఇది ఇలా ఉండగా చోరీకి పాల్పడిన వ్యక్తి తులసీదాస్ ఇంటి ఎదురుగా ఉన్న సీసీ ఫుటేజెస్ లో కనపడ్డాడు, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గుర్తించిన దొంగ తులసీదాస్ ఇంటి ప్రహరీ గోడను దూకి ఇంట్లోకి ప్రవేశించిన అనంతరం తలుపులను పగలగొట్టి ఇంట్లో ఉన్న ఐదు లక్షల నగదు నాలుగు తులాల బంగారాన్ని అపహరించకపోయినట్లు ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి గిరిజనుడికి సంక్షేమ పథకాలు అందేందుకు చర్యలు

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం, డిసెంబర్ 22,ప్రజాజ్యోతి :** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన ఛాంబర్ లో వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుంచి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపారు. అనంతరం పీవో రాహుల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఎక్కువగా దరఖాస్తులొచ్చాయని పేర్కొన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమధికారి అశోక్, ఈఈ మధుకర్, డిటిఆర్ ఓఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీఓ పవర్ వేణు,ఎస్డిసి ఉదయ్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, జేడియం హరికృష్ణ, ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న జిల్లా మండల నాయకులు
- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన సర్పంచులు
- పండుగ వాతావరణం తలపించేలా కొనసాగిన ప్రమాణ స్వీకారం మహోత్సవం









**చంద్రుగొండ,డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయితీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందుగా చంద్రుగొండ గ్రామపంచాయతీలో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అయ్యన్నపాలెం అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా బయలుదేరి ప్రధాన సెంటర్ లో ఉన్న ఇందిరమ్మ, అంబేద్కర్, విగ్రహాలకు పూలమాలలు వేసి గ్రామపంచాయతీ కి చేరుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార సభలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి సత్యనారాయణ, గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులను కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

**గ్రామపంచాయతీల వారిగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్లు**

1) చంద్రుగొండ సర్పంచ్ గా ఇస్లావత్ రుక్మిణి, ఉప సర్పంచ్ గా అంతటి రామకృష్ణ, 2) బెండలపాడు సర్పంచ్ గా బొర్రా లలిత ఉప సర్పంచ్ గా బానోత్ బాలు, 3) దామరచర్ల సర్పంచ్ గా పోతిని సావిత్రి ఉప సర్పంచ్ గా సంగొండి రాఘవులు, 4) గానుగపాడు సర్పంచ్ గా కుంజ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ గా నునావత్ శంకర్, 5) గుర్రం గూడెం సర్పంచ్ గా పద్దం రమేష్, ఉప సర్పంచ్ గా శీలం రమేష్ రెడ్డి, 6) మద్దుకూరు కోడెం కృష్ణవేణి, ఉప సర్పంచ్ గా బడిగల శ్రావణ్, 7) మంగయ్య బంజర సర్పంచ్ గా మాలోతు గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ గా తీట్ల వసంత, 8) తిప్పనపల్లి సర్పంచ్ గా ధరావత్ రామారావు, ఉప సర్పంచ్ గా సయ్యద్ అజ్గర్, 9) పోకల గూడెం సర్పంచ్ గా గుగులోతు బాబు, ఉప సర్పంచ్ గా యాసం లక్ష్మి, 10) రావికంపాడు సర్పంచ్ గా భుక్య సరిత, ఉప సర్పంచ్ గా కుక్కల ముత్యాలు, 11) రేపల్లె వాడ ఇరుప స్రవంతి, ఉప సర్పంచ్ గా గాలి పద్మ, 12) తుంగారం సర్పంచ్ గా గూగుల్ ప్రవీణ్ ప్రకాష్, భుఖ్య నరేష్, 13) సీతాయి గూడెం సర్పంచ్ గా పిట్టల రామ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ గా మాయర సర్వేశ్, 14) వెంకటయ్య తాండ సర్పంచ్ గా మాలోత్ పద్మ, ఉప సర్పంచ్ గా బొర్రా విజయలక్ష్మి, ప్రమాణస్వీకారం చేశారు. వీరితోపాటు వార్డు సభ్యులు కూడా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, మండల నాయకులు సారేపల్లి శేఖర్, నన్నక సంపత్, కేశబోయిన నరసింహారావు, కిరణ్ రెడ్డి, నిమ్మగడ్డ శ్రీను, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొనగండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, చీదెళ్ల పవన్ కుమార్, చోటు, ఎండి షబ్బీర్, సిహెచ్ మనోహర్, కడియాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి బి రాజు



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ కమిటీ సమావేశాలు ఈనెల 28 _ 29న జనగాం పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ సమావేశాల సందర్భంగా 28 న విద్యా సదస్సు లో భాగంగా "ట్రంప్ సుంకాల దాడి –కేంద్ర ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె నాగేశ్వర్ ద్వారా ఉపన్యాసం ఉంటుందన్నారు, మరో అంశం "భారత రాజ్యాంగం విలువలు –విద్య" అంశం పై మాడభూషి శ్రీధర్ ఆచార్యులు ఉపన్యాసం,మరో అంశం "అసమానతలు లేని విద్యా రంగం" అనే అంశంపై మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపన్యాసం, 29వ తేదీన ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు ,ఈ సమావేశంలో సంవత్సర కాలంగా టీఎస్ యుటిఎఫ్ నిర్వహించిన కార్యక్రమాలపై, కార్యకలాపాల నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ ప్రవేశపెట్టిన అనంతరం రాష్ట్ర విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు, రాష్ట్రకమిటీ విస్తృత సమావేశాలు విజయవంతం కోసం విడుదల చేసిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు , ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచ ప్రధానోపాధ్యాయులు ఏ పద్మలత, పాల్వంచ మండల అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి హరి సింగ్ ,పాల్వంచ మండల ఉపాధ్యక్షులు సత్య శ్రీ, సీనియర్ నాయకులు మండల కార్యదర్శి సొమ్లు, బి శ్రీనివాస్, అంజని, రవికుమార్, నగేష్, మంజుల పాఠశాల కాంప్లెక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- బసవతారక కాలనీ సర్పంచ్‌గా జరుపుల కాశమ్మ బాధ్యతల స్వీకారం.



**పాల్వంచ (టౌన్),డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** పాల్వంచ మండలంలోని బసవతారక కాలనీ గ్రామ పంచాయతీలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సమక్షంలో తొలుత నూతన సర్పంచ్ జరుపుల కాశమ్మతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఉప సర్పంచ్ చల్ల భాగ్యమ్మ ప్రమాణ స్వీకారం చేశారు.తదుపరి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జరుపుల కాశమ్మ మాట్లాడుతూ,తమపై విశ్వాసం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని,గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**గుండాల ప్రజా జ్యోతి 22.** అనుమాన స్వాధ స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన గుండాల మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది గుండాల మండల కేంద్రంలోని గుండాల తండాకు చెందిన లూనావత్ దేవేందర్ (35) అనుమానాస్పద శిథిల మృతి చెందాడు భార్య సోనా తెలిపిన వివరాల ప్రకారం గత ఏడు సంవత్సరాలుగా గుండాల గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా (పారిశుద్ధ్య కార్మికుడిగా) పనిచేస్తూ ఉన్నాడని అందులో భాగంగానే ఉదయాన్నే గ్రామ పంచాయతీకి వెళ్తున్నానని చెప్పి వెళ్లాడని మధ్యాహ్నం వాట్సప్ ద్వారా భర్త మరణాన్ని తెలుసుకొని వెళ్లి చూడగా అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడని తెలిపారు గుండాల పోలీస్ స్టేషన్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు గుండాల పోలీసులు కేసు నమోదు చేసి డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు



# దమ్మపేటలో ప్రజాపాలన ఆరంభం - ప్రజల తీర్పుతో అధికారంలోకి

- గ్రామ అభివృద్ధే లక్ష్యం నూతన సర్పంచ్ పగడాల రామదేవి
- ఘనంగా సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం
- హాజరైన అశ్వారావు పేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ









**దమ్మపేట,డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో దమ్మపేట గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే సర్పంచ్ పగడాల రామదేవి–రాంబాబు నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని బాణాసంచా కాల్చుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంచాయతీ కార్యాలయానికి చేరుకొని, దమ్మపేట మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ పగడాల రామదేవి,ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బత్తుల సాయి, ధర్మసోతు పద్మ, పసుమర్తి కుసుమాంబ, రూప రాంబాబు, పూనెం పోలమ్మ, గోళ్ళ భవాని కృష్ణ, చిన్నశెట్టి నాగలక్ష్మి, బద్దె వెంకటలీల, దాసరోజు సరిత, చాట్ల శ్రీనివాసరావు, దారా రాముఅధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణస్వీకారం అనంతరం పంచాయతీ కార్యాలయంలో నూతన పాలకవర్గం ప్రత్యేక పూజలు నిర్వహించి తమ స్థానాల్లో కొలువుదీరారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి ప్రమాణస్వీకార పత్రాలపై సంతకాలు తీసుకొని సాధారణ సమావేశం, హాజర్ రిజిస్టర్లో నమోదు చేయించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నూతన పాలకవర్గం సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దమ్మపేట గ్రామ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి అవసరమని సూచించారు. అలాగే మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ పగడాల రామదేవి, పగడాల రాంబాబు, 10వ వార్డు సభ్యురాలు చిన్నశెట్టి నాగలక్ష్మిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో దమ్మపేట ఎస్ఐ సాయి కిశోర్ రెడ్డి , మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ సభ్యులు, మహిళలు, యువత, మీడియా ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాప్రతినిధుల బాధ్యత ఎమ్మెల్యే జారే







**దమ్మపేట,డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి):** ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దమ్మపేట మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా తీసుకొని ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా అమలు చేస్తూ గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు రైతు సంక్షేమం, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తక్షణ పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే జారే సమక్షంలోఘనంగా మందలపల్లి పాలకవర్గం ప్రమాణస్వీకారం

- సర్పంచ్‌గా గుజ్జుల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్‌గా చింతలపాటి మురళి



**దమ్మపేట,డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి):** మందలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గుజ్జుల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్‌గా చింతలపాటి మురళి అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వార్డు సభ్యులందరూ కూడా ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలు స్వీకరించారు.ఈ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, దమ్మపేట ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి, పర్వతనేని ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మందలపల్లి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.

# 28న కిన్నెరసాని గురుకుల పాఠశాల స్వర్ణోత్సవాలు

- 26న భారీ ర్యాలీ
- పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





**పాల్వంచ(టౌన్),డిసెంబర్ (ప్రజా జ్యోతి ):** కిన్నెరసాని డ్యామ్ సైట్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల స్వర్ణోత్సవాలు ఈ నెల 28న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.పాఠశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంతో గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 26న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థి సంఘ నాయకులు తెలిపారు. పాఠశాల పరిధిలో ఉన్న పాత స్టేజ్ పగుళ్లతో నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన అంజనాపురం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి తేజావత్ జానకీ రాం తన సొంత నిధులతో నూతన స్టేజ్ నిర్మాణంతో పాటు గోల్డెన్ జూబ్లీ పైలాన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.ఈ విషయాన్ని ప్రధాన నిర్వహణ కమిటీ సభ్యులు నల్లాన్ చక్రవర్తుల చక్రవర్తి,యస్కే ఖాదర్,పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్,రవి రాథోడ్,తావురియా,పడిగా సత్యనారాయణ,గొంది వెంకటేశ్వర్లు, వెంకన్న,కృష్ణ,మోహన్ తదితరులు వెల్లడించారు.ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ట్రైనింగ్ ఐఏఎస్ సౌరబ్ శర్మ పాల్గొనవలసిందిగా పూర్వ విద్యార్థి సంఘం తరఫున రమేష్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్,కుంజా రాజేష్,ధారవత్ వెంకన్న తదితరులు ఆహ్వానించారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

**చర్ల, డిసెంబర్ 22:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 126వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు రాహుల్ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గణిత హెచ్.ఓ.డి. ఎం.వి.ఎల్. నరసింహారావు మాట్లాడుతూ గణితం మన జీవితాన్ని క్రమబద్ధీకరించి, సమస్యలను పరిష్కరించడానికి తార్కికంగా ఆలోచించడానికి, సృజనాత్మకతను పెంచడానికి సహాయపడుతుంది ఇది సాంకేతికత, సైన్సు ,ఇంజనీరింగ్ ఆర్థిక రంగాలకు చాలా అవసరం అని మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి భవిష్యత్తును అంచనా వేయడానికి ఇది ముఖ్యమైన సాధనమని గణితం యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థుల చేత కూడికలు, తీసివేతలు, భాగాహారాలు ,గుణకారాలు ఎలా సులభంగా నేర్చుకోవాలో కొన్ని వర్కింగ్ మోడల్స్ చూపించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం చేసిన ఉపాధ్యాయులు నరసింహారావు, రాజా ,లావణ్య ,సంధ్య ,సంగీత, కోమల గారిని పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి.ఎన్. కుమార్, ప్రతిభా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాస్త్రి , పాఠశాల ప్రిన్సిపాల్ వర్మ రాజు అభినందించారు.









# సింగ"రేడు"కు... బువ్వ కరువు....!

- రోజు వారి కూలీలుగా మారిన కార్మికన్న
- పూలు అమ్మిన చోటే కట్టెలమ్ముతున్న వైనం!
- ఓపెన్ కాస్టులతో ఉపాధి సమాధి
- కారుణ్య నియామాకాలతో కంటి తురుపు
- కానరాని నూతన గనులు
- ఓసీలపైనే ఆసక్తి
- అధిక ఉత్పత్తే కారణమా!
- ఊసేలేని కొత్త నియామకాలు
- మొక్కుబడిగా సింగరేణి వేడుకలు
- నేడు సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవం

**రక్తా మాంసాల స్వేదంతో... భూగర్భంలోని నల్ల బంగారాన్ని వెతికి తీసి... కోట్లాది మందికి వెలుగులు పంచుతున్న సింగ'రేడు'.... అనేక సంస్కరణల చట్రంలో నలిగిపోతున్నాడు... నాడు దర్జాగా బతికిన కార్మికన్న నేడు రోజు కూలీగా... రెక్కాడనిదే డొక్కాడని దైన స్థితికి చేరుకున్నాడు.ఓపెన్ కాస్టుల పేరుతో కార్మికుల పొట్టగొడుతున్న విధానంతో... ఇల్లందుతో పాటు సింగరేణి గనులు... చరిత్ర గర్భంలో కలిసిపోయే ప్రమాదం దాపురించింది... సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'ప్రజాజ్యోతి' ప్రత్యేక కథనం..**

● ఇల్లందు, ప్రజాజ్యోతి

బ్రిటిష్ పాలనలో దేశ వ్యాప్తంగా జరిగిన సర్వేలో తొలిసారిగా బొగ్గు నిక్షేపాలను 1986లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియమ్ కింగ్ కనుగొన్నాడు. హైదరాబాద్ దక్కన్ కంపెనీ లిమిటెడ్ ను ఏర్పాటు చేసి బొగ్గు తవ్వకాలను ప్రారంభించారు. 1921లో వ్యాపార పెరుగుదల కోసం మద్రాసులో కంపెనీ కార్యాలయాన్ని స్థాపించారు. అప్పటివరకు దక్కన్ కంపెనీగా ఉన్న పేరును సింగరేణి కంపెనీ లిమిటెడ్ గా మార్చి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో సర్వే నిర్వహించి బొగ్గు నిక్షేపాలను కనుగొన్నారు. సింగరేణి సంస్థ ఆరంభంలో పని చేసే కార్మికులకు డబ్బులకు బదులు జొన్నలు, గోధుమలు, బియ్యం, పంచదార తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేసేవారు. భూగర్భ గనులలో జరుగుతున్న నిత్య ప్రమాదాలకు భయపడి కార్మికులు పారిపోతుండగా కాపలా పెట్టి మరి పని చేయించేవారు. మృత్యుకుహదాల్లాంటి చీకటి గుహల్లోకి వెళ్లి బొగ్గును వెలికితీసి దేశానికి వెలుగులు నింపారు. ఈక్రమంలో సంస్కరణల ఫలితంగా సింగరేణిలో యంత్రాల జోరును పెంచుతూ కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ వచ్చారు. నష్టాలు వస్తున్నాయంటూ యాజమాన్యం ఓ పథకం ప్రకారం ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తూనే మరో వైపు ఓపెన్ కాస్టుల వైపు మొగ్గు చూపింది. ఇల్లందు ఏరియాలో జేకే-1,2,3,4,5, 29 డిప్ గనులను ఒక్కొక్కటిగా మూసి వేస్తూ ఓసి-1,2 లను ఏర్పాటు చేసింది. అనంతరం ఓసి-2 ను సైతం మూసివేశారు. జెకె5 ఓసి బంద్ కావడం, జెకె5 ఓసి పొడిగింపు ప్రాజెక్ట్ (పూసపల్లి ఓసి) కు అనుమతులు కాలయాపన కావడం, కోయగూడెం పిట్ 3 ఓసి కూడా త్వరలో బొగ్గు ఉత్పత్తి పూర్తకావడం వల్ల ఇల్లందు ఏరియా భవిష్యత్తు పూర్తిగా ప్రశ్నార్థకమైందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సుమారుగా 500 మంది కార్మికులు జేకే-5, కెఓసిలలో పని చేస్తున్నారు. ఈప్రాంతంలో పని చేసే కార్మికులను క్రమశిక్షణ పేరుతో ఇతర ప్రాంతాలకు బదిలీలు చేశారు. వెరసి తట్టా, చమ్మాస్ లేని సింగరేణిని చూపించడమే లక్ష్యంగా పని చేస్తూ మరో వైపు పట్టణంలోకి దూసుకువచ్చి జేకే-5 ఓసి విస్తరణ పేరుతో ఇల్లందు పట్టణాన్ని కబళించింది. టేకులపల్లి మండలంలో కోయగూడెం ఓసి-1, 2 ల ఏర్పాటుతో నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకుండానే బలవంతంగా వారి భూములను లాక్కోవడం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఈవిధంగా నల్ల బంగారానికి పుట్టినిల్లయిన ఇల్లందు పరిసర ప్రాంతాల్లో ఓసీలను ఏర్పాటు చేసి బొగ్గు నిక్షేపాలను అతి తొందరగా తరలించుకు పోయేందుకు రంగం సిద్ధం చేయడం జరిగింది. దింతో స్థానికులు కూడు, గూడు, గుడ్డ కోల్పోయి భిక్షగాళ్లలా మారే పరిస్థితులు దాపురించాయి. కార్మికులతో నాడు కళకళలాడిన గనులు నేడు వెలవెలబోతున్నాయి. పూలు అమ్మిన చోటే కట్టెలు అమ్మిన చందంగా దర్జాగా బతికిన కార్మికులు నేడు కూలీలుగా మారి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. దక్షిణ భారతదేశంలోనే రెండవ పెద్ద పరిశ్రమగా లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న సింగరేణిలో పని చేసే ఉద్యోగులే కాకుండా ప్రత్యేకంగా, పరోక్షంగా ఆధారపడి జీవనం గడిపేవారు లక్షలాది మంది ఉన్నారు. భూగర్భ గనుల మూసివేత, ఓసీల ఏర్పాటుతో ఉద్యోగ ఉపాధిని కార్మిక వర్గం కోల్పోతూ వస్తుంది. దీనికి తోడు ఓసీలలో కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ, యాంత్రీకరణ, మస్టర్ల కోత, సమ్మె హక్కు తొలగింపు తదితరాలు ఒకదాని వెంట మరొకటి వేగాన్ని పుంజుకున్నాయి. సంస్థలో లక్ష 17వేల మంది ఉన్న కార్మికులు నేడు దాదాపు 37 వేలకు తగ్గిపోయారు. ఈ సంఖ్యను మరికొంత కుదించేందుకు యాజమాన్యం పథక రచన చేస్తుంది. ఇప్పటికే సివిల్ శాఖతో పాటు భూగర్భ గనులు, వర్క్ షాప్ లను మూసివేస్తూ సివిల్ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడంతో కాంట్రాక్టు కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది.

## వందేళ్ళ పోరాటాలు....!

సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆది నుండి కార్మిక సంఘాలు పోరాటాలు చేస్తున్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. కార్మికుల పక్షాన నీతి నిజాయితీగా పనిచేసిన నాటితరం నాయకులు నిర్మించిన పునాదులపై నేటితరం నాయకులు సమస్యలను విస్మరించి స్వలాభం కోసం వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. యాజమాన్యానికి తొత్తులుగా మారిన పలువురు నేతల వ్యవహార శైలి ఫలితంగా నాడు కొట్లడి సాధించుకున్న అనేక హక్కులు నేడు హరించాయి. కార్మికునికి ప్రాణప్రదమైన వారసత్వ ఉద్యోగాలు కోల్పోగా మరోవైపు విఆర్ఎస్, గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరుతో కార్మికులను మెడ పెట్టి బయటకు గెంటి వేస్తున్నారు. విఆర్ఎస్, గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరుతో దాదాపు రూ.వేల కోట్లను కార్మికులకు యాజమాన్యం ఇచ్చింది. ఈ డబ్బులతో సుమారుగా 30 భూగర్భ గనులను ఏర్పాటు చేసి లక్ష 25 వేల మంది కార్మికులకు ఉద్యోగ, ఉపాధి కల్పించే అవకాశాలు ఉన్నప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలు జరగడం లేదు. సంస్థలో కార్మికులకు ఇంత అన్యాయం జరుగుతున్నా కార్మిక సంఘాల నాయకులు స్పందించకపోవడంతో యాజమాన్యం ఏకంగా కూడా డిసిప్లేన్ లాంటి నల్ల చట్టాలను ప్రయోగించి కార్మికుల సమ్మె హక్కుతో పాటు అనేక హక్కులను హరించి వేస్తుంది.

## భూగర్భ గనులతోనే భవిష్యత్తు....

గోదావరి పరివాహక ప్రాంతంలో సుమారు 8775 మిలియన్ టన్నుల బొగ్గు దాదాపు 1100 మీటర్ల నుండి 1600 మీటర్ల లోతున ఉన్నట్లు కేంద్ర జియోలాజికల్ సర్వే తేటతెల్లం చేసింది. భూగర్భ గనులలో నష్టాలు వస్తున్నాయనే కుట్రపూరితంగా నెపం మోపి ఓపెన్ కాస్టులను వడివడిగా ఏర్పాటు చేస్తున్నారు. ఓసీలలో కేవలం 100 నుండి 120 మీటర్ల లోతు వరకే బొగ్గును వెలికితీసే అవకాశం ఉంది. అంటే 1600 మీటర్ల లోతున ఉన్న బొగ్గులో కేవలం 10 శాతమే తీస్తుండగా మిగిలిన 90 శాతం బొగ్గు భూమిలోనే సమాధి కానుంది. 8775 మిలియన్ టన్నుల బొగ్గులో 133 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఇప్పటివరకు దాదాపు 1200 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే తీయడం గమనార్హం. సింగరేణి యాజమాన్యం, పాలకపక్షాలు ఒక పథకం ప్రకారం తెలంగాణ ప్రాంతంలోని ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సహజ మరణానికి గురి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో కోల్పోయిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్ధరించి కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపారు.

## వారసత్వ ఉద్యోగాలు... సరే కొత్త నియామకాల సంగతి....

గత జాతీయ సంఘాలు కార్మిక హక్కుగా ఉన్న వారసత్వ ఉద్యోగాలు పోగొట్టడం జరిగింది. వాటిని తిరిగి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కారుణ్య నియామకాల పేరుతో ప్రవేశపెట్టడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా... సింగరేణి కార్మికుని ఆరోగ్యపరంగా సమస్య ఉంటే తిరిగి ఆ కుటుంబంలో కొడుకు, బిడ్డ, అల్లుడు, అన్న, తమ్ముడికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది. దీనివల్ల కొత్తగా నియామకాలు జరపడం లేదనేది వాస్తవం. సింగరేణి సంస్థల్లో రాష్ట్రానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉంటుంది. కానీ సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతుంటే అధిక వాటా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎందుకు అడ్డుకోలేకపోతుందో అర్థం కాని పరిస్థితి. ఇలా నూతన భూగర్భ గనులు మూసివేస్తూ త్వరితగతిన అధిక ఉత్పత్తి సాధించేలా ఓపెన్ కాస్టులను తీయడంతో పాటు వాటిని సైతం ప్రైవేటీకరణ చేయడం వల్ల రానున్న రోజుల్లో సింగరేణి కార్మికులు కనిపించడం కష్టమే.

## ఆవిర్భావ వేడుకలను విస్మరిస్తున్నారా

సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు యాజమాన్యం ప్రతిఏటా రూ. లక్షల ఖర్చుతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. కానీ నేడు ఆ పరిస్థితి లేకపోవటం, సంస్థవ్యాప్తంగా 11 ఏరియాలలో ఏదో మొక్కుబడిగా వేడుకలకు నిధులు కేటాయించడం పట్ల కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణితో సంబంధం లేని ప్రాంతాల అభివృద్ధికి సైతం నిధులు కేటాయించడం, ఫుట్ బాల్ క్రీడాకారుడు మెస్సీతో ఫుట్ బాల్ ఆడేందుకు సింగరేణి నుంచి సుమారుగా రూ. 10 కోట్లు వెచ్చించడం, ఐఏఎస్ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ. లక్ష అందజేయడం వల్లనే నేడు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని పరిస్థితి ఏర్పడిందని కార్మికులు అంటున్నారు. మరి ముఖ్యంగా రూ. కోట్ల లాభాలతో కార్మికుల కష్టాలతో కలకలాడుతున్న సింగరేణి సంస్థ ఆ సంస్థకు పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాపై వివక్షత చూపుతుందనే బహిరంగ విమర్శలు లేకపోలేదు. అసలు సింగరేణి సంస్థతో సంబంధంలేని ప్రాంతాలలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహించడం వల్ల రూ.కోట్లల్లో ఖర్చు చేయడం జరుగుతుంది. ఇల్లందు ఏరియాలో మాత్రం ఇప్పటివరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి జాబ్ మేళా నిర్వహించకపోవడం గమనార్హం.

## స్పష్టం కానీ కార్మిక సంఘాల వైఖరి

సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యాజమాన్యం ఏదో చేసాములే అన్న చందంగా వ్యవహరిస్తున్నప్పటికీ కార్మిక సంఘాల వైఖరి ఏమిటనేది అంతుచిక్కడం లేదని కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు. కార్మికులు, సంస్థ కోసం ఉండే కార్మిక సంఘాలు ఇలా నోరు మెదపకపోవడం పట్ల పలు అనుమానాలకు అజ్యాం పోస్తుందని విమర్శలు ఉన్నాయి.

## ఇల్లందు మనుగడ ప్రశ్నార్థకమేనా?

సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా పట్ల యాజమాన్యం కొంత వివక్షత చూపుతుందనే అనుమానాలు లేకపోలేదు. గతంలో కార్మికులతో కళకళలాడిన ఇల్లందు ఏరియా నేడు భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ లు లేక.. ఉన్న ఓపెన్ కాస్ట్ లు ఉత్పత్తి లేక మూతపడటం... కోయగూడెం ఓసిలో నాణ్యతలేని బొగ్గు కారణంగా ఇల్లందు ఏరియా పరిస్థితి సంకట స్థితిలోకి మారిందని చెప్పొచ్చు. జెకె5 ఓసి మూతపడటం, ఇక్కడ పనిచేసే కార్మికులను ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్ పై బదిలీ చేయడం జరిగింది. జెకె5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు (పూసపల్లి ఓసి) కు అనుమతుల పేరుతో కాలయాపన చేస్తున్నారని, ఇల్లందు ఏరియాను కన్నుమార్గం చేసేందుకే ఈ ప్రయత్నాలు చేస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు.

## అరకొర నిధులు కేటాయింపు

సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గత సంవత్సరం యాజమాన్యం ఇల్లందు ఏరియాకు రూ. 2.25 లక్షలను కేటాయించడం జరిగింది. దీంతో అధికారులు భారీ స్థాయిలో ఏర్పాట్లను నిర్వహించారు. కానీ ఈ ఏడాది సింగరేణి సంస్థ పొదుపు మంత్రం పేరుతో సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియాకు కేవలం రూ. 50 వేలు నిధులు కేటాయించడం వల్ల గతంలో లేని విధంగా ఈ ఏడాది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిపే పరిస్థితి నెలకొందని కార్మికులు కన్నీరు పెడుతున్నారు. ఇష్టానుసారంగా సింగరేణి సంస్థ నిధులను ఇతర అవసరాలకు వినియోగించి నేడు సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అరకోర నిధులు కేటాయించి తూతూమంత్రంగా కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి సంస్థ పూర్తిగా విస్తరించి ఉన్న ఏరియాలలో మాత్రమే సింగరేణి సంస్థ నిధులు ఖర్చు చేయాలని, ఇతర ప్రాంతాలకు నిధులు వెచ్చించి ఇలాంటి వేడుకలను మొక్కుబడిగా నిర్వహించవద్దని, రానున్న రోజుల్లో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సైతం జరపకుండా చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టేలా వ్యవహరించవద్దని కార్మికులు, పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇప్పటికైనా యాజమాన్యం, వాళ్లకు ప్రభుత్వాలు చొరవ చూపి నూతన భూగర్భ గనులను ప్రారంభించి ఓపెన్ కాస్ట్ లను పూర్తిగా రద్దు చేసి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కార్మికులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా మనుగడ కోసం చొరవ చూపాలని, బొగ్గు గనుల ప్రాజెక్టులు ప్రారంభించి ఇల్లందుకు మరల పూర్వ వైభవం తీసుకురావాలని కార్మికులు, కార్మిక సంఘ నాయకులు కోరుతున్నారు.





రైతు లేనిదే...మనిషి జీవనమే లేదు

దేశానికి రైతే వెన్నెముక..... తన ఎన్నంటి ఉండేది అందరూ

వందల కోట్ల మంది ఆకలి తీర్చే అన్నదాతకు అండగా ఉండేది ఎందరు..?

పట్టేడు అన్నం పెట్టే రైతన్నకు ప్రాముఖ్యత ఉందా..?

నేడు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం

# అన్నదాత సుఖీభవ...

**పొద్దు పొడవకముందే నిద్రలేచి, సద్దిముట్ట కట్టుకొని, నాగలి చేతబట్టి, ఎడ్లను బండికి కట్టి, పొలానికి సాగేళ్లి, మళ్ళీ సూర్యుడు అస్తమించి వరకు మనకోసం మన లాంటి ఎందరో మనుషుల కోసం జీతం కూడా తీసుకోకుండా వ్యవసాయం చేసి మన ఆకలి తీర్చడం కోసం తన కడుపును కలుచుకొని కష్టపడే వాడే రైతన్న....రైతు లేనిదే మనిషి లేడు.. రైతే దేశానికి వెన్నుముక లాంటివాడు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు. ఈ రోజు దేశ వ్యాప్తంగా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం పెట్టే రైతన్నను గుర్తు చేసుకునే రైతు దినోత్సవం గత చరిత్ర ను మన పూర్వీకుల అనుభవాలను నెమరువేసుకుంటూ ఆనందం జీవితం గడపడానికే ఉత్సవాలు చేస్తూ ఉంటాము..**

**అశ్వారావుపేట, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి :** పొద్దు పొడవకముందే నిద్ర లేచి, సద్దిముట్ట కట్టుకొని, నాగలి చేత బట్టి, ఎడ్లను బండికి కట్టి, పొలానికి సాగేళ్లి, మళ్ళీ సూర్యుడు అస్తమించి వరకు మనకోసం మన లాంటి ఎందరో మనుషుల కోసం జీతం కూడా తీసుకోకుండా వ్యవసాయం చేసి మన ఆకలి తీర్చడం కోసం తన కడుపును కలుచుకొని కష్టపడే వాడే రైతన్న....రైతు లేనిదే మనిషిలేడు..రైతే దేశానికి వెన్నుముక లాంటివాడు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు. ఈ రోజు దేశ వ్యాప్తంగా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం పెట్టే రైతన్నను గుర్తు చేసుకునే రైతు దినోత్సవం గత చరిత్ర ను మన పూర్వీకుల అనుభవాలను నెమరువేసుకుంటూ ఆనందం జీవితం గడపడానికే ఉత్సవాలు చేస్తూ ఉంటాము సమాజానికి ఒక నిర్ధేశిత సందేశము ఇవ్వడానికి దినోత్సవాలు చేస్తూఉంటాం సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం పండుగలు చేస్తాము ఏది చేసినా ఎక్కడ చేసినా ప్రపంచ మానవాలి శ్రేయస్సు కోసమే నిర్ధేశించబడుతుంది పెళ్లిరోజు, అమ్మల రోజు, నాన్నల రోజు ప్రేమికుల రోజు. ఈ రోజుల్లో మనం ప్రత్యేకంగా వారి గురించి అలోచించి, వాళ్ళను కొనియాడి, మన బాధ్యతను గుర్తు చేసుకొంటాము. మరి ఈరోజు డిసెంబర్ 23 న రైతు దినోత్సవం – గురించి అలోచించి మన బాధ్యతలేమిటో తెలుసుకోవాలి

**రైతు దినోత్సవాన్ని ఎందుకు జరుపుకొంటారో తెలుసా..?**

అన్నదాత సుఖీభవ అంటాం. రైతు సంతోషంగా ఉంటే.. దేశం సంతోషంగా ఉంటుందనేది నిజం రైతు లేనిదే మనిషి లేడు.. రైతే దేశానికి వెన్నుముక లాంటివాడు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు. ఈ రోజు దేశ వ్యాప్తంగా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లే. అలాంటి రైతు ఆరు నెలలు కష్టపడినా, శ్రమ అంతా చేతికి దక్కుతుందనే నమ్మకం లేదు. అయినా సరే రైతులు మాత్రం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం కొనసాగిస్తున్నారు. అన్నదాతలు కష్టించి పనిచేస్తూ.. ఆహారాన్ని ఉత్పత్తి చెయ్యడం వల్లే.. దేశవ్యాప్తంగా శతాధిక కోట్ల మంది ఆకలి తీరుతోంది. మన దేశం నుంచి విదేశాలకు కూడా ఆహారం ఎగుమతి అవుతుందంటే రైతుపడే కష్టం మనం గుర్తించాలి. డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు.

**ఈ రోజే రైతు దినోత్సవం ఎందుకంటే...?**

చౌదరి చరణ్ సింగ్ భారత దేశానికి 5వ ప్రధానమంత్రి . ఆయన చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందరీ చట్టం రద్దు అయి కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం ప్రవేశ పెట్టడం జరిగింది. రైతుల గురించి, వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ కృషి చేశారు. దీంతో చరణ్ సింగ్ రైతు బంధుగా పేరుతెచ్చుకున్నారు. ఆయన రైతులకు చేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అని నామకరణం చేశారు. అంతర్జాతీయ వ్యవసాయదారుల దినోత్సవం కూడా ఏప్రిల్ 17న జరుపుతారు. అయితే మనదేశం తమకంటూ ప్రత్యేకంగా వ్యవసాయదారుల దినోత్సవం ఉండాలనే లక్ష్యంతో చౌదరి చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని ఎంచుకోవటం జరిగింది. ఆయన పార్లమెంట్ని ఎదుర్కొలేకపోయి తాత్కాలిక ప్రధానిగానే 1980లోనే పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. చరణ్ సింగ్ రైతు నాయకుడిగానే 1987 మే 29న మరణించారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చరణ్ సింగ్ .. రైతులకు చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్ జాతీయ రైతు దినోత్సవంగా భారత దేశంలో జరుపుకొంటారు

**ఒక వైపు అతివృష్టి.. మరో వైపు అనావృష్టి**

రైతన్నకు అనునిత్యం ఒక వైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి వెంటాడుతూనే ఉన్నాయి. అన్నదాతల జీవితాలకు భరోస లేని పరిస్థితి తీసుకువస్తున్నాయి. దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో.. పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. అందుకే జై జవాన్.. జై కిసాన్ అనే నినాదం యావత్ భారతవనిలో వినిపిస్తుంది. దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు. ప్రభుత్వాల సంగతి పక్కన పెడితే అటువంటి రైతుకు ఎంతమంది వెన్నంటి ఉంటున్నామో ఎవరికి వారుగా మనమే ఆలోచించుకోవాలి... అన్నదాత సుఖీభవ అని దీవించడం తప్ప...



